RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -281 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 20 ఆగస్టు 2025

# నేనూ మార్గదర్శినే...

## 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా: సీఎం చంద్రబాబు

### సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ఆకాంక్ష

-గివ్ బ్యాక్ అన్నది సమాజ నినాదం కావాలి

ఎదిగిన వారు పేదలను పైకి తీసుకురావాలన్న కార్యక్రమం ఇది

మంగళగిరిలో పి-4 కార్యక్రమాన్నిప్రారంభించిన సిఎం చంద్రబాబు





**అమరావతి,ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పీ4 (4) (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని మంగళగిరిలో చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. మిగతాది 2లో...

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



విపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగు తేజం!

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ రెడ్డి

ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా

ఏకగ్రీవం చేయాలన్న అధికార పక్షం ఆశలకు గండి

2లో.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా-బుదిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు

2లో.




## సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు



- అవసరమైతే చట్టం తేవడానికి వెనకాడం
- వైసిపి దుర్మార్గపు ప్రచారాలను అడ్డుకుంటాం
- హోంమంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
సోషల్ మీడియా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు-చేసి నిజానిజాలు పరిశీలిస్తాం అని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పోస్టులను అరికట్టేందుకు అవసరమైతే చట్టం తీసుకొచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినా వైకాపానేతల్లో మార్పు రాలేదని అనిత అన్నారు. అమరావతి ముంపునకు గురైందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుమిగతాది 2లో...



2లో.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

సుప్రీంలో సునీత లాయర్ వాదన

సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

యూరియా కోటా విడుదల చేయండి

కేంద్రానికి సిఎం రేవంత్ రెడ్డి వినతి

**హైదరాబాద్,ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. మిగతాది 2లో...



## మిగ్-21 విమానాలకు వీడ్కోలు... ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

భారత వాయుసేనలో ఒక శకం ముగింపు..

చివరిసారిగా గాల్లోకి మిగ్-21

సెప్టెంబర్ 19న చండీగఢ్‌లో చివరి ల్యాండింగ్

1971 యుద్ధంలో కీలక పాత్ర పోషించిన యుద్ధ విమానం

ప్రమాదాల కారణంగా 'ఫ్లయింగ్ కాఫిన్' అనే అపవాదు

తేజస్ విమానాల ఆలస్యంతోనే సేవల కొనసాగింపు




2లో.

## ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

సరిహద్దు సమస్య పరిష్కారంపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల చర్చలు

భారత్ లేవనెత్తిన మూడు కీలక అంశాలపై చర్యలు తీసుకుంటామని చైనా హామీ



2లో.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి

ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో విపక్షాల ఇండియా కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. ఎవరూ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పేరును ఈరోజు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న అధికార పక్షం ప్రయత్నాలకు ప్రతిపక్షాలు గండికొట్టినట్టయింది.

జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయవ్యవస్థలో విశేషమైన అనుభవం ఉంది. ఆయన 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థాయిలో పనిచేసిన తెలుగు వ్యక్తిని ప్రతిపక్షాలు తమ అభ్యర్థిగా ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికి బదులుగా ఇండియా కూటమి సైతం దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో అనూహ్యంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తెచ్చింది. దీంతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరు ఇద్దరు దక్షిణాది నేతల మధ్య ఆసక్తికరంగా మారింది. ఈ ఎంపిక ద్వారా ప్రతిపక్షాలు కేవలం పోటీ ఇవ్వడమే కాకుండా, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖుడిని బరిలోకి దించి వ్యూహాత్మకంగా వ్యవహరించాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక...

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

హైదరాబాద్,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.

కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## వివేకా హత్య కేసును లోతుగా దర్యాప్తు చేయాలి

### సుప్రీంలో సునీత లాయర్ వాదన

### సునీత, ఆమె భర్త, సిబిఐ అధికారిపై కేసుల క్వాష్

న్యూఢిల్లీ**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**

వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని వివేకా కుమార్తె సునీత లాయర్ సిద్దార్థ లూథ్రా పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు- రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు- సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు- అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ..నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు- సాక్ష్యాలున్నాయని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## మిగ్-21 విమానాలకు వీడ్కోలు...

## ఛండీగఢ్ లో చివరి ల్యాండింగ్!

న్యూఢిలీ**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**

భారత వాయుసేన చరిత్రలో చెరగని ముద్ర వేసిన మిగ్-21 యుద్ధ విమానాల ప్రస్థానం ముగింపు దశకు చేరుకుంది. ఆరు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించిన ఈ తొలి సూపర్ సోనిక్ ఫైటర్ జెట్, సెప్టెంబర్ 19న చండీగఢ్ ఎయిర్‌బేస్‌లో తన చివరి ల్యాండింగ్ చేయనుంది. 1963లో వాయుసేనలో చేరిన ఈ విమానం, తన వేగం, చురుకుదనంతో ఒకప్పుడు ఆకాశంలో రారాజుగా వెలిగింది. యుద్ధ క్షేత్రంలో అసమాన ధీరుడు1971 భారత్-పాక్ యుద్ధంలో మిగ్-21 విమానాలు కీలక పాత్ర పోషించాయి. ఆ యుద్ధంలో పాల్గొన్న ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) పృథ్వీ సింగ్ బ్రార్ తన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌పై రెండు 500 కేజీల బాంబులు జారవిడిచి, శత్రువులకు చెందిన నాలుగు ఎఫ్-86 సాబ్రే జెట్‌ల నుంచి చాకచక్యంగా తప్పించుకున్నానని ఆయన తెలిపారు.

# నేనూ మార్గదర్శినే...

(మొదటి పేజి తరువాయి)



పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు.పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటు-ంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటు-ంబాలను టార్గెట్‌గా పెట్టు-కున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనసున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటు-ంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు క-÷-టటె-ల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరచడమే లక్ష్యం

### ప్రధాని మోదీతో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక సమావేశం

న్యూఢిల్లీ**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**

భారత్, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల సడలింపు దిశగా కీలక ముందడుగు పడింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు.

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది.

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన వాంగ్ యీ, తన పర్యటనలో భాగంగా ఈ ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్-చైనా సరిహద్దు సమస్యపై 24వ విడత ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చల్లో సరిహద్దు వాణిజ్యం, నదీ జలాల సమాచార మార్పిడి, కనెక్టివిటీ, వాణిజ్య సంబంధాలు, యాత్రికులకు సౌకర్యాలు వంటి పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

అంతకుముందు వాంగ్ యీ, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో రేర్ ఎర్త్స్, ఎరువులు, టన్నెల్-బోరింగ్ యంత్రాలకు సంబంధించి భారత్ వ్యక్తం చేసిన మూడు ప్రధాన ఆందోళనలపై సానుకూలంగా స్పందిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని వాంగ్ యీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, "రెండు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు వివాదాలుగా మారకూడదు, అలాగే పోటీతత్వం సంఘర్షణకు దారితీయకూడదు," అని స్పష్టం చేశారు. ఈ పర్యటన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఒక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న నేపథ్యంలో వాంగ్ యీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యే అవకాశం ఉంది.

# సోషల్ మీడియా దుష్ప్రచారాలపై కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)

అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. సొంత మీడియాలో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. అమరావతిపై వైకాపా అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారు. ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారు. రాజధానిగా అమరావతి కొనసాగాలని లక్షలాదిగా మహిళలు బయటకు వచ్చి పోరాడారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక్కో ఇటు-కా పేర్చుకుంటూ సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారు. అది చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై రాజద్రోహం కింద కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే రాద్ధాంతం చేశారు. వైకాపా సొంత పత్రికలో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన శ్రీకాంత్ ఇప్పటికే నెల్లూరు జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. పెరోల్ ఇచ్చిన వారంలోపు రద్దు చేసి జైలుకు పంపాం. పెరోల్ ఎవరు ఇచ్చారనేదానిపై దర్యాప్తు చేపట్టాం.. చర్యలు తీసుకుంటాం. దీని వెనుక ఏం జరిగిందో.. ఎవరున్నారో పరిశీలిస్తున్నాం. మాజీ సీఎం జగన్ కొందరిని పెంచి పోషించారు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు కూడా కొనసాగుతుందని అనుకోవద్దు. అసాంఘిక శక్తులు, ముఠాలు, రౌడీలు జాగ్రత్తగా ఉండాలి. ఇది వైకాపా ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వమని తెలుసుకోవాలి. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసని హోం మంత్రి అన్నారు. 14 నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని.. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారామె. వీటిని చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలతో ఎదురుదాడి చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీపై హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. అబద్దాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలోనూ అవే అవాస్తవాలను ప్రచారం చేశారని దుయ్యబట్టారు. ఉదయం లేచింది మొదలుకొని అమరావతి మునిగిపోయింది అని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో నిర్మాణాల వద్ద పునాదుల వద్ద కాస్త నీరు చేరవా అని ఆమె ప్రశ్నించారు. నెగిటివ్ యాంగిల్‌లో సోషల్ మీడియాలో ప్రొజెక్ట్ చేయడం దారుణమన్నారు. అమరావతి మహిళా రైతులు నాడు బయటకు వచ్చి పాదయాత్రలు చేసి అమరావతిని నిలబెట్టారని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అమరావతిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి మునిగిపోతుంది.. పొన్నూరు వైపు నీటిని డైవర్ట్ చేశారని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని అనిత ఫైర్ అయ్యారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు అడ్డుకట్ట

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:** ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం డిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్లు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టనున్నారు. కోట-బుంది గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ-ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 20 ఆగస్టు 2025

# శ్రీశైలంలో సమీక్ష నిర్వహించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.





**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 19:**
నంద్యాల జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ శాఖలు మరియు గిరిజన సంక్షేమ శాఖ కమిటీలు చేపట్టిన కార్యక్రమాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 6 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1663 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా, వీటిలో 1620 ప్రధాన, 43 మినీ అంగన్వాడీలు ఉన్నాయి. 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు, 40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు. బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులు ఉపయోగం పొందారు. గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని 101 సాక్షం అంగన్వాడీల్లో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. (పోషణ వటికాలు, వాటర్ ఫిల్టర్లు, ఎల్ ఈ డి స్క్రీన్లు). 2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ ఏడాది 157 మంది పిల్లలు రక్షించబడ్డారు, బాల్య వివాహాలు, ఫోక్సో, బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నారు. త్వరలో స్వంత భవన నిర్మాణం ప్రారంభమవుతుంది. "మహిళలు, పిల్లల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత. ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి చేస్తున్నాం. మహిళల రక్షణకు, మర్యాదకు కట్టుబడి పనిచేస్తున్నామన్నారు.

# రోడ్డుప్రమాదాల నియంతరణకు ప్రతి ఒక్కరూ పోలీసుల కోసం సహకరించాలి.

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. - హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 19:**
నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో భాగంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న హైవేలలో, రద్దీ ప్రాంతాలలో, ముఖ్యమైన కూడళ్లలో అవగాహన కల్పించడానికి అనువైన అన్ని ప్రదేశాలలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు అతివేగంగా ప్రయాణించడం వల్ల మరియు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణం కలుగుతుంది.

ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# గణేష్ మండపాల పర్మిషన్లు నేరస్థుల పేరిట ఇవ్వరాదు.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 19:** గణేష్ మండపాల పర్మిషన్ ఏర్పాట్లు మంజూరు చేసేటప్పుడు రౌడీషీటర్లు ఫ్యాక్షనిస్టులు ముటాకక్షలు ఉన్న వ్యక్తుల పేరు మీదుగా పర్మిషన్ మంజూరు చేయరాదు,
నిమజ్జనం టైం లో సున్నపు పొడి కందెన రసాయనిక పదార్థాలు కోడిగుడ్లు వాడకుండా నిరోధించండి అని కోరారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ అభ్యర్థించడం జరిగినది. జిల్లాకే ఆదర్శంగా డోన్ పట్టణంలో డిఎస్పి శ్రీనివాసులు డోన్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష డోన్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో గణేష్ నిమజ్జనం కమిటీ పార్టీలకు కులాలకు అతీతంగా



రాజకీయాలకు అతీతంగా ఉత్సవ కార్యక్రమంలో సహకరించాలని నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ నాగరాజు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాకి ఆదర్శంగా డోన్ సబ్ డివిజన్లో శాంతిభద్రతలను కాపాడుతూ పండగలు ఉత్సవాలు జాతరలు ఎన్నో రకాల దైవ కార్యక్రమాలను నంద్యాల జిల్లాలో డోన్ డివిజన్లో శాంతిభద్రతలను కాపాడడంలో డోన్ మండల పోలీసుల కృషి ప్రశంసనీయమని చాలా తక్కువ సిబ్బందితో శాంతిభద్రతలను కాపాడడంలో ప్రశంసనీయమని ప్రస్తుతం జరుగుతున్న వినాయక నిమజ్జనం కార్యక్రమమునకు ప్రజాసంఘాల నాయకులు సామాజిక సేవా సంఘాల నాయకులు విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ బజరంగ్దళ్ తదితర హిందూ సేవా సంస్థలు అన్ని సంఘీభావంతో నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం గావించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినియోగదారుల సంఘాల నాయకులు మల్యాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయంలో సంచార, అర్ద సంచార, విముక్తి జాతుల మహాసభ పత్రిక ఆవిష్కరణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:**
సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ "స్ఫూర్తి" కార్యక్రమం ఆగస్ట్ 30 న జరగబోయే సంచార అర్ద సంచార విముక్త జాతుల మహాసభ కు ముందుగా పత్రిక ఆవిష్కరణ నంద్యాల జిల్లా కార్యాలయం లో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బోయ బాలకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. అభిరుచి మధు, పరివేక్షణ లో జిల్లా కార్యాలయంలో పోస్టర్లు రిలీజ్ చెయ్యడం జరిగింది. ఆగస్ట్ 31 సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార "జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఏంటి డిఎన్టి సంఘాలు కుల



సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా " స్ఫూర్తి " కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజం లో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచు ఆహ్వాన కరపత్రిక విడుదల చేశారు అలాగే జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ టి డి ఎన్ టి సెల్ కన్వీనర్. అరబోలు నాగరాజు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు అశ్విన్ కుమార్, పాలసీ రీసెర్చ్ జిల్లా కన్వీనర్ శ్రీధర్ బాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు. బాలవేంకటేశ్వర్లు, బాలముని, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రోప్ జంప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రీ శాంతినికేతన్ విద్యార్థులు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:** నంద్యాల కాంతి నగర్ లోని శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఈనెల 16, 17 తేదీలలో నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల యందు అత్యున్నత ప్రతిభ కనబరచి ఆంధ్రప్రదేశ్ జంప్ రోప్ అసోసియేషన్ సెక్రటరీ మరియు సిఈఓ ల చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు.

**బంగారు బతకాలు సాధించిన విద్యార్థులు..**
1. జి. సుధీర్, 2. ఎం. లోకేష్, 3. ఏ .గురు తరుణ్, 4. డి .అఖిలేష్ కుమార్, 5. ఎస్. వలి

**వెండి పథకాలు సాధించిన విద్యార్థులు:**
1. కే . ఓబులేసు, 2. ఎం. సుకుమార్, 3. పి .యశ్వంత్ నాయక్

**తామ్ర పతకాలు సాధించిన విద్యార్థులు:**
1. ఏ .గురు తరుణ్, 2. లోకేష్ నాయక్, 3. వై .విష్ణువర్ధన్

ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులకు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల యందు పాఠశాలల అధినేత సుధాకర్ అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఇలాంటి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. ఇలాంటి రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ స్థాయి పోటీలకు సంబంధించిన ప్రశంసా పత్రాలు విద్యార్థులకు భవిష్యత్తులోఉద్యోగాన్వేషణలో ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థులు వచ్చేనెలలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరిగే జాతీయస్థాయి పోటీల లో పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జానీ, శ్రీలేఖ, మధు, సతీష్ లను శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయక చవితి విగ్రహాలకు చందా అందజేస్తున్న బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:**
నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు నివాసం ఉంటున్న వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు నంద్యాల పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలకు దాదాపుగా 18



వినాయక విగ్రహాలకు చందా అందజేశాను అని ఆయన పేర్కొన్నారు. పెద్ద విగ్రహాలకు 5000 చొప్పున చిన్న పాటి విగ్రహాలకు 3000 రూపాయల నగదు చొప్పున అందజేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

# చిన్నారి ప్రాణం కాపాడిన కానిస్టేబుల్ కు సన్మానం..!





**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 19:**
గత రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రం నందు కర్ణాటక బీజీపూర్ కు చెందిన ఓ కుటుంబం ఏడాది వయసున్న శిశువును కారులో వదిలి దర్శనార్థం దేవాలయంలోకి వెళ్లారు. అయితే కారులో చిన్నారి ఊపిరాడక ఇబ్బంది పడుతున్న చిన్నారిని గమనించిన కానిస్టేబుల్ కారు అద్దాలు పగలగొట్టి చిన్నారి ప్రాణం కాపాడేందుకు సమయస్ఫూర్తి ప్రదర్శించిన మహానంది పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు హోం మినిస్టర్ వంగలపూడి అనిత సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిసిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం సాయంత్రం మహానంది పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి చంద్రశేఖర్ కు శాలువా వేసి, మెమొంటో ఇచ్చి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. తోటి సిబ్బంది శభాష్ అంటూ మెచ్చుకోసాగారు.

# రాజన్నకు రాఖీ కట్టిన చెంచు సోదరీమణులు.

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 19:**
శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి కి ఆత్మకూరు మండలం బైర్లూటీ చెంచు గూడెం గిరిజన మహిళలు రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం ఉదయం వేల్పనూరు లోని స్వగృహం నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెంచు సోదరీమణులను ఆప్యాయంగా పలకరించి



వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. సొంత సోదరుడి కంటే ఎక్కువగా మాపై రాజన్న చూపే ప్రేమను తాము ఎప్పటికీ మరువలేమని చెంచు గూడెంల అభివృద్ధికి, చెంచుల సంక్షేమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజన్న చేసే కృషిని ఎన్నటికీ మరువలేమని సంతోషం వ్యక్తం చేశారు.

# హెల్మెట్ ధరించడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఆళ్లగడ్డ పోలీసులు.

**వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలి. ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్.**





**ఆంధ్రప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ ఆగస్టు 19:** ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ గారి ఆధ్వర్యంలో మంగళవారం ఆళ్లగడ్డ పట్టణం లోనీ నాలుగు రోడ్ల కూడలిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఒకరు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం కాదని వారి వెనుక వారి కుటుంబం ఉంటుందని ఆలోచించి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని ఆయన అన్నారు. అలాగే హెల్మెట్ ధరించని వాళ్లకు వాహనదారుల చేతనే హెల్మెట్ కొనిపించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని , సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై జయప్ప , పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 19:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు %ం% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# రైతులను ఆదుకోవాలి

**రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 19:**



ఇవాళ రాష్ట్రంలో రైతులు యూరియా భూమి మందులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు బడాబాబులు ముందే యూరియా మందులు తీసుకెళ్లి ఈ పంట కాకుండా మళ్లీ పంటకు సరిపోయే విధంగా కొందరు స్టాక్ పెట్టుకొని చిన్న సన్నాకర్ రైతులకు యూరియా అందడం లేదు అని రైతులు వాపోతున్నారు. ఇవాళ అన్నదాత సుఖీభవ రైతుల అకౌంట్లో పడని వాళ్ళు పీఎం కిసాన్ అమౌంట్ పడని రైతులు 20 తారీకు లోపల నమోదు చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్లు అంటున్నారు అలాగే ఏదైతే రైతులకు ఇన్సూరెన్స్ ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకునే టైం ఆగస్టు 14 కే ముగిసిందని సచివాలయం అగ్రికల్చర్ ఆఫీసర్స్ చెబుతున్నారు. అయినా రైతులు ఆఫీసర్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు ఫోన్లు చేస్తే ఆఫీసర్లు లిఫ్ట్ చేయడం లేదు కావున ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తా ఉంది ఏదైతే ప్రభుత్వం ఇచ్చిన గడువును పొడిగించాలని అలాగే పంట నమోదు చేసే విషయంలో గ్రామాల్లోకి వెళ్లి జెన్యూన్ గా నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైసంగంగా డిమాండ్ చేస్తా ఉన్నాం. ఆరుకాలం కష్టం చేసి ఎండనక వాననక దేశానికి తిండి పెడుతున్న అన్నదాత రైతన్నను ఆదుకోవాలని ప్రభుత్వాలకు విన్నవిస్తున్నాము.

# ధర్మము వల్లనే సకల సౌఖ్యాలు సాధ్యం

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా ఆగస్టు 19:**



ధర్మము వలన అర్థముతో పాటు సకల సౌఖ్యాలు కలుగుతాయని, ధర్మము వలననే ఈ సమస్థ ప్రపంచం ఆధారపడి ఉన్నదని, అటువంటి ధర్మాచరణ ప్రతి వ్యక్తి కర్తవ్యమని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మా ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, ఒంటెడుదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం సి తులశమ్మ, దమాం జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కెశవరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కె. ఉపేంద్ర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి సంజీవరెడ్డి, ఈశ్వర్, జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ నాగేశ్వరప్ప,, గ్రామ పెద్దలు జి లక్ష్మీ కాంత్ రెడ్డి, జివి రాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కె చంద్రశేఖర్ రెడ్డి, వీరప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

**లయన్స్ క్లబ్ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాల ప్రదానం.**

**పురస్కార గ్రహీతలు: సుబ్రహ్మణ్యం, శేషాద్రి రెడ్డి, అల్లా బకాష్,జవహర్. -కార్యక్రమ సౌజన్యం: కూర మురళీకృష్ణ ప్రసాద్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:** మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర మురళీకృష్ణ ప్రసాద్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ కార్యాలయంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్లు ఆవుల సుబ్రహ్మణ్యం, బంకా శేషాద్రి రెడ్డి,సయ్యద్ అల్లా బకాష్, కాసిం జవహర్ లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి, డాక్టర్ జి. రవికృష్ణ పాల్గొని మాట్లాడుతూ పురస్కార గ్రహీతలు అనేక సంవత్సరాలుగా ఫోటోగ్రఫీ రంగంలో విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. ఫోటోగ్రఫీ ప్రతి మనిషి జీవితంలో వారి జ్ఞాపకాలను శాశ్వతంగా నిక్షిప్తం చేసే ప్రక్రియ అని ఆ దిశలో ప్రజలతో అవినాభావ సంబంధం ఉన్న వృత్తి ఫ్రోటోగ్రాఫర్లదని అన్నారు. ఫోటోగ్రఫీలో అనేక ఆధునిక పరిణామాలు వచ్చాయని ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్, తదుపరి కలర్ ఫోటోలు, ఫిలిం రీల్, ఇప్పుడు డిజిటలైజేషన్ దశకు చేరుకుందని, ఇప్పుడు ఛాయా చిత్రకారులు చక్కటి గ్రాఫిక్ వర్క్ తో ఫోటోల ఆల్బమ్ అందంగా రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కూర మురళీకృష్ణ ప్రసాద్, సభ్యులు కశెట్టి చంద్రశేఖర్, బాబురావు, పోసిన సుబ్బారావు, ఇమ్మడి రామకృష్ణుడు, యూసుఫ్, పవన్, కిషోర్, మేడా చంద్రశేఖర్,సాయి మనోజ్, రామయ్య, ఫోటోగ్రాఫర్ ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కార గ్రహీతలతో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు.

# అసెంబ్లీ తీర్మాన కాపీ అమరావతిలోనే ఉంది.

**సవరణలు చేసి కేంద్రానికి పంపి,ఒప్పించి వాల్మీకులకు న్యాయం చెయ్యండి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:** 2017 లో వాల్మీకులను ఎస్టి లుగా పునరుద్ధరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా 2018 లో రెండు పర్యాయాలు వెనక్కు వచ్చి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉందనే విషయం అందరికి తెలుసు అని కనుక ప్రభుత్వం సవరణలు చేసి కేంద్రానికి పంపి ప్రధాని గారిని ఒప్పిస్తే ఎస్టి పునరుద్ధరణ తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందుతుందని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,పాణ్యం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం పాణ్యం ఎంవిఆర్పీఎస్ ముఖ్యనేతల సమావేశంలో పులికొండన్న మాట్లాడుతూ కొందరు అవగాహన లేని కుల రాజకీయనేతలు తీర్మాన కాపీ ఢిల్లీలో ఉందని చెబుతున్నారని కానీ తీర్మాన కాపీ రాష్ట్రప్రభుత్వ పరిధిలోనే ఉందని,గత ప్రభుత్వం 2023 లో కేవలం నాలుగు రాయలసీమజిల్లాల లోని వాల్మీకులను ఎస్టి లుగా పునరుద్ధరించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఎటువంటి ప్రయోజనం లేదని,కనుక 2017 లో అసెంబ్లీలో 8 జిల్లాల వాల్మీకులను ఎస్టి లుగా పునరుద్ధరించాలని అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే 2 పర్యాయాలు రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా రిజెక్ట్ చేసి రాష్ట్రానికి సవరణలు చేసి పంపమని 2018 లో పంపింది కనుక,ఎన్నికలలో ఇచ్చిన విదంగా ముఖ్యమంత్రి సవరణలు చేసి కేంద్రాన్ని ఒప్పించి,పార్లమెంట్ లో ఆమోదం పొందేలా చెయ్యమని ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి డిమాండ్ చేస్తూనే ఉన్నామని కాబట్టి వాల్మీకుల్లో ఇప్పటికే ఆవేశం పెరిగి పోతుంది కనుక ప్రభుత్వం వెంటనే వాల్మీకుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి సత్యాలు,అనంతపూర్ జిల్లా అధ్యక్షులు చంద్ర,నాయుడు,రమణ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా పోటీకి సిద్దంగా ఉండాలి

**పార్టీ కార్యకర్తలకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ పిలుపు**



**పార్వతీపురం,ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:** సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ.. పోటీ– ఏదైనా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీ– చేసేందుకు సిద్ధమవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో మాధవ్ మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉగ్రవాద కార్యకలాపాలను అణచివేస్తుందని మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ...విజయనగరంతో పాటు– అన్నమయ్య, సత్యసాయి జిల్లాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. నిఘా వ్యవస్థలు మరింత జాగ్రుతితో వ్యవహరించాలి. బోగస్ ఓటర్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలి. లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తాం. కడప జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో జగన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని మాధవ్ హితవు పలికారు.

# తాడిపత్రికి వీసా కావాలా?..

**ప్రజలు అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా: జేసీపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్**




అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. తాడిపత్రికి వెళ్లాలంటే వీసా ఏమైనా తీసుకోవాలా? అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని, తనను నియోజకవర్గంలోకి అడుగుపెట్టనీయకుండా చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

అనంతపురంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పోలీసుల అండతోనే జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, అధికారులు ఆయన చేతిలో బందీలుగా మారారని ఆరోపించారు. తాను ఎక్కడికి వెళ్లినా పోలీసులు తనను అనుసరిస్తున్నారని, తనపై ఆంక్షలు విధించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో వైసీపీ నేతలపై జేసీ వర్గీయులు దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.రాజకీయ కక్ష సాధింపులు మానుకుని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని జేసీకి సవాల్ విసిరారు. తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలపై సిట్ తో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే తాడిపత్రిలో ఎవరు దౌర్జన్యాలు చేస్తున్నారో, ఎవరు అరాచకాలు సృష్టిస్తున్నారో తేలిపోతుందని స్పష్టం చేశారు. తాడిపత్రి ప్రజలు తనను వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికల్లో తనకు 80 వేల ఓట్లు వచ్చాయని కేతిరెడ్డి గుర్తుచేశారు. ప్రజలు కనుక తనను నిజంగా అడ్డుకుంటే, తన ఇల్లు రాసిస్తానని, కానీ పోలీసుల సాయంతో టీడీపీ నేతలే ఈ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. జేసీ వర్గీయులు ప్రజల నుంచి అక్రమ వసూళ్లు మానుకోవాలని హితవు పలికారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రిలోకి అనుమతించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అక్రిడిటేషన్ కమిటీ జీ.ఓ ను సవరించి స్థానిక పత్రికలకు న్యాయం చేయాలి.

**-షేక్ మస్తాన్ వలి, నవ్యాంధ్ర ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 19:** రాష్ట్రంలో పలు పత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు మంజూరుకు సంబందించి రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీ.ఓ విడుదల చేసింది.ఈ జీ.ఓ, స్థానిక పత్రికలకు మేలు చేసేవిధం గా కాకుండా పత్రికలను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ఉందని నవ్యాంధ్ర ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్ వలి అన్నారు.మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ,ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ అస్తవ్యస్తంగా ఉందని అది కేవలం పెద్ద పత్రికలకు మేలు చేసే విధంగా ఉందన్నారు.ఈ ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన జీ.ఓ కంటే గత ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ 142 లోనే స్థానిక పత్రికలకు మేలు జరిగిందన్నారు .గత ప్రభుత్వం లో 8 పేజీలతో రెగ్యలర్ గా నడిపిన పత్రికలకు కర్నూలు



ఉమ్మడి జిల్లాలో 10 అక్రిడిటేషన్ ఉండగా ప్రస్తుత జీ.ఓ లో 6 అక్రిడిటేషన్ లు మాత్రమే మంజూరు చేసే విధంగా ఉందన్నారు.గత ప్రభుత్వం కంటే అధిక అక్రిడిటేషన్ లు మంజూరు చేస్తామని ఊదర గొట్టిన కూటమి ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు.అలాగే పీరియయాడికల్స్ (వార.పక్ష,మాస్ పత్రికలకు కు కూడా కేవలం ఒక్క అక్రిడిటేషన్ తోనే సారి పెట్టిందన్నారు. 4,పేజీలకు,8పేజీలకు ఏమీ తేడా లేకుండా అందరిని ఒకే గాటిన కట్టిందన్నారు.8 పేజీలతో నెలకు వేల రూపాయలు ఖర్చు పెడుతున్న పత్రికలకు న్యాయం జరగలేదన్నారు. 8పేజీలతో రెగ్యులర్ గా నడుపుతున్న పత్రికలకు జీ.ఓ ను సవరించి, నియోజక వర్గానికి ఒక్కొక్క అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,అలాగే పీరియాడికల్స్ కు రెవిన్యూ డివిజన్ కు ఒకటి చొప్పున మంజూరు చేయాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ,అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.

# దేవుని మాన్యాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుదాం.




**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 19:** దేవుని మాన్యాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుదామని ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ మహానందిలో జరిగిన మూడు జిల్లాల జరిగిన ఈవోల సమావేశంలో పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు అనంతపురం , మరో జిల్లాకు చెందిన పలు ఆలయాలకు సంబంధించిన కార్య నిర్వహణ అధికారులతో మహానందిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి మాట్లాడుతూ గత సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రస్తుతం ఆలయాలకు సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని వాటి వివరాలు మీ దగ్గర ఉన్నాయని ప్రశ్నించారు. చట్ట పరంగా అన్యాక్రాంతం అయిన ఆలయ భూముల వ్యవహారంలో నాన్ చూడు ధోరణి అవలంబించ వద్దని హెచ్చరించారు. ఆయా దేవస్థానాలకు సంబంధించిన ఎవరైనా పాత బకాయిలు ఉంటే వసూలు చేయాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆర్ జె సి ఆదేశించారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన భాగ్యం కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు వివిధ జిల్లాలోని ఆలయ కార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో దుర్ఘటన

**వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్ -హైటెన్షన్ వైర్ తగలడంతో ఇద్దరు యువకుల దుర్మరణం**

హైదరాబాద్**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**హైదరాబాద్ రామంతాపూర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళు ్తుండగా విద్యుత్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ -టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి



దర్యాప్తు చేస్తున్నారు. రామంతాపూర్‌లోని గోఖలేనగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రథంపై శ్రీకృష్ణుడి ఉరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేశారు. ఆదివారం రాత్రి స్థానిక వీధుల్లో యాదవ సంఘం భవనం నుంచి శ్రీకృష్ణుడి ఉరేగింపు చేపట్టారు. ఓవైపు వర్షం పడుతుండగా మరోవైపు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి రథయాత్ర కొనసాగింది. ఉరేగింపు దాదాపు పూర్తయి తిరిగి రథాన్ని యాదవ సంఘ భవనం వద్ద పెట్టేందుకు వెళ్తుండగా రథాన్ని ముందుకు లాగుతున్న జీపు ఆగిపోయింది. మరో వంద అడుగుల దూరం ఉండటంతో చేతులతో తోస్తూ వెళ్లారు. మరో 50 అడుగుల దూరం ఉండగానే ఆకస్మాత్తుగా రథాన్ని లాగుతున్న వాళ్లు గట్టిగా అరుస్తూ కిందపడి పోయారు. అప్పటికే రథంపై ఉన్న వాళ్లు ఏం జరిగిందో అర్థం కాక పరుగులు పెట్టారు. వేలాడుతున్న విద్యుత్తు తీగ రథానికి తగిలి షాక్ కొట్టింది. దీంతో వెనుక నుంచి తోస్తున్న వాళ్లు 9 మంది అపస్మార స్థితిలో పడిపోయారు. వారిని రక్షించేందుకు స్థానికులు కొందరికి సీపీఆర్ కూడా చేసినా ఫలితం లేకుండాపోయింది.

ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మరో నలుగురిని చికిత్స కోసం వివిధ దవాఖానాలకు తరలించారు.

# వెనుకబడిన విద్యార్థుల కడుపులు మాడుస్తున్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలి.




**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు ఆగస్టు 19:** కర్నూలు జిల్లా ఓర్వకల్ నందు సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ సుంకన్న ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి కుళ్లిపోయిన కూరగాయలతోనే విద్యార్థులకు భోజనం పెడుతున్న అధికారుల పర్యవేక్షణ కరువై వెనుకబడిన తరగతుల విద్యార్థుల కడుపులు మాడుస్తున్న విద్యార్థుల పక్షాన ఆలోచించవలసిన ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మద్దిలేటి సైతం హెచ్.డబ్ల్యూ.ఓ కు సహకరించిన మద్దిలేటిని కూడా తక్షణమే సస్పెండ్ చేయాలి అని విద్యార్థి సంఘాలుగా కర్నూల్ నగరం నందు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని రాధిక గారికి ఛాంబర్ నందు విద్యార్థి సంఘాలు వార్డెన్ సస్పెండ్ చేయాలని జిల్లా బి.మహేంద్ర బాబు,ఉదయ్, రవీంద్ర, శేఖర్, అయ్యన్న,శరత్, రాజీవ్, మాల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ అధికారి హాస్టల్లను తనిఖీ చేయకుండా కేవలం కుర్చీకి పరిమితం కావడం సిగ్గుచేటని విద్యార్థుల అహంకారాలు పక్కనపెట్టి కమీషన్లకు కక్కుర్తి పడటం సిగ్గుచేటని విద్యార్థుల ఆకలి కేకలను అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి పర్యవేక్షణ తీరుకు అద్దం పడుతున్నాయని తక్షణమే వార్డెను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు,యుఎస్ఎఫ్ఐ, ఆర్.వైఎఫ్ బిసి,ఎస్సి,ఎస్టీ, మైనారిటీ, పి.ఎస్.యు,డి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని టీడీపీ, వైసీపీ, జనసేన, బీఆర్ఎస్ లను కోరుతున్నా: షర్మిల

**పార్టీలకతీతంగా సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలుగు పార్టీలకు పిలుపు**

**చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్, కేసీఆర్‌కు ప్రత్యేక విజ్ఞప్తి**

**తెలుగు బిడ్డకు దక్కిన గౌరవాన్ని నిలబెట్టాలని సూచన**

ఇండియా కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తెలుగువాడైన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ప్రకటించిన నేపథ్యంలో, వైఎస్ షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీలకు ఒక కీలక విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి, తెలుగు బిడ్డగా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహకరించాలని



మంగళవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఆమె అభివర్ణించారు.జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి కాదని, ఆయన ఒక స్వతంత్ర నిపుణుడని షర్మిల స్పష్టం చేశారు. "ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు న్యాయ రంగంలో విశేష అనుభవం ఉంది. ఆయన ఎంపికను రాజకీయ కోణంలో చూడవద్దు" అని ఆమె అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటి నిష్పక్షపాత న్యాయ నిపుణులు ఉన్నత పదవుల్లో ఉండటం అవసరమని ఇండియా కూటమి భావిస్తోందని ఆమె పేర్కొన్నారు. పార్టీల మధ్య ఉన్న రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, తెలుగు వ్యక్తికి దక్కిన ఈ గౌరవాన్ని నిలబెట్టేందుకు అందరూ కలిసి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తెలుగువారి ఐక్యతను చాటాలని షర్మిల సూచించారు.

# హెచ్ఎం రామచంద్రారెడ్డి పై చర్యలకు సిఫారసు చేయాలి





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 19:**నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ గా కె.సతీష్ కుమార్ పనిచేయుచున్న సమయంలో అక్రమంగా సమాచార హక్కు చట్టం దుర్వినియోగం సాకుతో 30.08.2022న అప్పటి డిఇఓ రంగారెడ్డి సస్పెండ్ చేసిన సంగతి విదితమే. ఆ సమయంలో రేవనూరు పాఠశాల హాజరుపట్టిని మార్పిడి మరియు టాంపరింగ్ చేసి, సస్పెన్షన్ అలవెన్స్ నిలిపివేసి, వేధించి తప్పు చేసిన అప్పటి హెచ్.ఎం రామచంద్రా రెడ్డి పై రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా అధికారులకు ఆధారాలతో పిర్యాదు చేసినట్లు బహున టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ మాట్లాడుతూ తమ పిర్యాదుపై స్పందించిన విద్యాశాఖ అధికారులు విచారణాధికారులుగా నంద్యాల డీఈఓ కార్యాలయ ఏడి చౌడేశ్వరి, బెలగల్ ఎంఇఓ ఆదాం బాష లను నియమించి 03.12.2024న విచారణ చేయించినట్లు తెలిపారు. విచారణాధికారులు తమ విచారణ నివేదికను కార్యాలయంలో గత ఐదు నెలల క్రితం సమర్పించారని తెలిపారు. కావున తక్షణమే హెచ్.ఎం రామచంద్రా రెడ్డి పై తగు చర్యల నిమిత్తమై కడప ఆర్జేడీ కి సిఫారసు చేయాలని డిఈఓ శామ్యూల్ పాల్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.అంతేకాకుండా క్రాఫ్ట్ టీచర్ ప్రేమసాగర్ కు ఇటీవలే జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో అన్యాయం జరిగిందని, తాను అప్పీలు చేశారని, అందులో వాస్తవ రికార్డుల ఆధారంగా విచారించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలపనూరు లో పోస్టింగ్ ఆర్డర్స్ జారి చేసి న్యాయం చేయాలని కోరారు.

# ఎన్టీఆర్ కుటుంబంలో విషాదం

**జయకృష్ణ భార్య పద్మజ మృతి -నివాళి అర్పించిన చంద్రబాబు తదితరులు**

హైదరాబాద్,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:** నందమూరి వారి ఇంట విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తనయుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మరణించారు. మంగళవారం ఉదయం ఆమె మరణించారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ స్వయాన సోదరి అవుతారు. పద్మజ మరణ వార్త విని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు– ఆయన కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నందమూరి ఫ్యామిలీకి చెందిన వారంతా ఒకొక్కరుగా జయకృష్ణ నివాసానికి చేరుకొంన్నారు. నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఉదయం



కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు–. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం అని చంద్రబాబు తెలిపారు. మంత్రి నారాలోకేశ్, భువనేశ్వరి, బాలకృష్ణ ఇక కటుఉంబ సభ్యులంతా నివాళి అర్పించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కేంద్రం యూరియా రాజకీయం !

**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి.
యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్దం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో




నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు– చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించు కునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ –టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ– ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు– చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

# అమెరికా చట్టాల ఉల్లంఘన ఆరోపణలు

## ఆరువేల విద్యార్థి వీసాల రద్దు



వాషింగ్టన్,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వలసచట్టం అమలు మరియు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు– పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు– సమాచారం. ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడింట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు– తెలిపారు. వీపాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడించలేదు.

--------------

# కాంగోలో తిరుగబాటు దారుల కిరాతకం


## కత్తులు, గొడ్డళ్లతో 52మంది నరికివేత

కాంగో,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు–దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపేశారు. ఈవిషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఏడీఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఏడీఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు– సంస్థ ఏడీఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013 నుంచి ఇప్పటివరకు దాదాపు 6వేల మందికి పైగా బలిగొన్నట్లు– నివేదికలు ఉన్నాయి. ఏడీఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

------

# బ్రిటన్‌లో జాత్యహంకార దాడి

## ఇద్దరు సిక్కుల ఊచకోత



లండన్,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
బ్రిటన్‌లో ఇద్దరు వ్యక్తులపై జాత్యహంకార దాడి ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడులకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. శిరోమణి అకాలీదళ్‌కు నాయకత్వం వహిస్తున్న సుఖ్‌బీర్ సింగ్ బాదల్ తెలిపిన వివరాల ప్రకారం.. యూకేలోని వోల్వర్‌హాంప్టన్ రైల్వేస్టేషన్ వద్ద ఈనెల 15న ఈ ఘటన జరిగింది. ఇద్దరు సిక్కు వ్యక్తులపై ముగ్గురు యువకులు దాడి చేశారు. ఈ జాత్యహంకార దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూకేలోని సిక్కు ప్రవాసుల భద్రత గురించి అధికార ప్రభుత్వం వద్ద లేవనెత్తాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అక్కడి పోలీసులను అభ్యర్థించారు. ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నామని, దీనిపై విచారణ కొనసాగుతుందన్నారు. అయితే, ఆ తర్వాత బెయిల్‌పై నిందితులు విడుదలైనట్లు– తెలుస్తోంది. యూకే ఎంపీ సురీనా బ్రాకెన్‌రిడ్జ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఘటనకు సంబంధించిన నివేదికలను తనకు అందజేయాలని పోలీసులను ఆదేశించారు. ఈసందర్భంగా వోల్వర్‌హాంప్టన్‌లోని ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు.

---------------

# వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

## మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు -విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరిక

విశాఖపట్నం,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
వాతావరణ పరిస్థితిపై విశాక తుపాను హెచ్చరిక కేంద్రం అధికారి కుమార్ కీలక సమాచారం ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిందని చెప్పారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లొద్దని హితవు చెప్పారు.వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని జగన్నాథ్ కుమార్ తెలిపారు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అన్ని పోర్టులలోనూ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందన్నారాయన. కోస్తా తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో



ఈదురు గాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఒరిస్సాలోని భవానీ పట్నానికి 90 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒరిస్సా, దక్షిణం చత్తీస్‌ఘడ్ మీదుగా ప్రయాణించి అల్ప పీడనముగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జగన్నాథ్ తెలిపారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు– ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లిన వారు చెట్ల కింద తలదాచుకోవద్దని సూచించారు. సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలన్నారు.

# మరాఠా యోధుడి ఖడ్గం సేకరణ




ముంబయి**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి::** 17–18 శతాబ్దాల మధ్యకాలంలో మరాఠా సామ్రాజ్యాన్ని దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించిన యోధుడు ఒకటో రఘుజి భోంస్లేకి చెందిన ఖడ్గాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. లండన్‌లో జరిగిన ఒక వేలంపాటలో చేజిక్కించుకున్న ఈ ఖడ్గాన్ని ముంబయికి తీసుకొచ్చారు. ఇది దేశ వారసత్వ సంపదను పునరుద్ధరించేందుకు ఉద్దేశించిన చర్య అని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ఖడ్గాన్ని పి.ఎల్.దేశ్‌పాండే అకాడమీలో భద్రపరిచామని, సాంస్కృతిక శాఖ మంత్రి అశీశ్ షెలార్ అన్నారు. ఈ ఖడ్గాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లేందుకు ఒక బైక్ ర్యాలీ నిర్వహించాలని ముందు నిర్ణయించారు కానీ భారీ వర్షాల కారణంగా దాన్ని రద్దు చేశారు. ఛత్రపతి షాహు మహారాజ్‌కు సేనాపతిగా పనిచేసిన రఘుజీ భోంస్లే నాగ్‌పుర్ సామ్రాజ్య స్థాపకునిగా ప్రసిద్ధుడు. ఆయన మరాఠా సామ్రాజ్యాన్ని బెంగాల్, ఒడిశా తదితర ప్రాంతాలకు విస్తరించారు.

# శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం

## ఆపదలో ఉంటే శక్తి యాప్‌లో సహాయం కోరవచ్చు -మహిళలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

## మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ

విజయవాడ,**ఆగస్ట్ 19 ఆంధ్ర ప్రగతి:**
శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం 'మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం' జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ - కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చన్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీ–వల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు– సృష్టించి అపవాదులు వేయడం, వ్యక్తిగత




ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగు తున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు–న్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పది మందికిపైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ఐసీసీ(ఇంటర్నల్ కం÷–లపైంట్స్ కమిటీ–) ఉండాలని డాక్టర్ రాయపాటి అన్నారు. పని ప్రదేశంలో మహిళా ఉద్యోగులు గౌరవంగా, భద్రంగా పనిచేసే వాతావరణం కల్పించడం ఆయా సంస్థల యాజమాన్యల బాధ్యత అని తెలిపారు. మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు, బాలికల కష్ట సమయంలో సురక్షిత ఆశ్రయం, సహాయం పొందడానికి ఆశ్రయ గృహాలు, శక్తి సదన్ లు, సఖి సెంటర్లు, చైల్డ్ హోమ్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ లో అన్ని సేవలు ఒకే చోట లభిస్తాయన్నారు. విద్యార్థులు తమ చదువు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, తాజాగా ప్రారంభించిన 'స్త్రీశక్తి పథకం' వాటిలో ముఖ్యమైనదన్నారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్, మహిళ పథకాలపై అవగాహన పెంచేలా రూపొందించిన పోస్టర్ ను డాక్టర్ రాయపాటి శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో రాధాకుమారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి షేక్ రుఖ్సానా సుల్తాన్ బేగమ్, మహిళా కమిషన్ కార్యదర్శి అనురాధ, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, కార్యదర్శి,ప్రతినిధి టీ–.శ్రీనివాస్, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 2024 ఫైనల్లో బౌండరీ రోప్ జరిపారు

**● అంబటి రాయుడు సంచలన ఆరోపణలు**



గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో టీమిండియా విజేతగా నిలిచింది. సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ స్టన్నింగ్ క్యాచ్‌తో చిరస్మరణీయ విజయాన్నందుకుంది. 11 ఏళ్ల ఐసీసీ టైటిల్ నిరీక్షణకు రోహిత్ సేన తెరదించింది. అయితే బౌండరీ లైన్‌పై సూర్య పట్టిన మ్యాచ్ విన్నింగ్ క్యాచ్‌పై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. అది క్లియర్ సిక్స్ అని కొందరంటే.. ఔట్ అని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు బౌండరీ రోప్ జరిపారని ఆరోపించారు. సరిగ్గా ఏడాది తర్వాత ఈ క్యాచ్ వెనుక ఉన్న మిస్టరీని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెల్లడించాడు.ఆ ఫైనల్ మ్యాచ్‌కు అంబటి రాయుడు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో సూర్య క్యాచ్‌పై రాయుడు స్పందించాడు. కామెంటేటర్ల సౌకర్యం కోసం బ్రాడ్ కాస్టర్స్ సిబ్బంది బౌండరీ లైన్ జరిపారని చెప్పాడు.'ఆ ఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో వరల్డ్ ఫీడ్ కామెంటేటర్ల సౌకర్యం కోసం బౌండరీ రోప్‌ను వెనక్కి జరిపి ఒక కుర్చీ, స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమయ్యేముందు కుర్చీ, స్క్రీన్ తీసేసిన సిబ్బంది రోప్‌ను తిరిగి సెట్ చేయడం మర్చిపోయారు. అలా ఎవరికి తెలియకుండానే బౌండరీ సైజ్ పెరిగిపోయింది. ఈ విషయాన్ని మేం కామెంట్రీ బాక్స్ నుంచి గమనించాం. అదంతా దేవుడి ప్లాన్‌లా అనిపించింది.బౌండరీ లైన్ జరపకుండా ఉంచితే మాత్రం సూర్య పట్టిన ఆ క్యాచ్ సిక్స్ అయ్యేదా అంటే కచ్చితంగా చెప్పలేను. ఎందుకంటే సూర్య ఇంకాస్త ముందు నుంచి పరుగెత్తి క్యాచ్ పట్టేవాడేమో. ఏది ఏమైనా సూర్య పట్టిన క్యాచ్ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అది క్లియర్ క్యాచ్. ఆ రోజు లక్ భారత్‌వైపు ఉంది.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. ప్రపంచకప్ విజయానంతరం వివాదాస్పదంగా మారిన ఈ క్యాచ్‌పై రాయుడి మాటలతో క్లారిటీ వచ్చేసింది. డేవిడ్ మిల్లర్ కొట్టిన భారీ షాట్‌ను సూర్య బౌండరీ లైన్‌పై అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పింది.

# ప్రసిధ్ కృష్ణ విషయంలో నిర్ణయాలు కరెక్ట్ కాదు

**● గంభీర్, మోర్కెల్ పై భరత్ అరుణ్ సీరియస్**

టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పై టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ సీరియస్ అయ్యాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో పేసర్ ప్రసిధ్ కృష్ణ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ కాదని విమర్శించాడు. ప్రసిధ్ కృష్ణ తన బౌలింగ్ లెంగ్త్‌ను మార్చుకుని, బాగా బౌలింగ్ చేస్తున్న టైమ్‌లోనే అతన్ని పక్కనపెట్టేశారని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంతో అతని రిథమ్ పోయిందని, గ్రోత్ ఆగిపోయిందని భరత్ అరుణ్ అసహనం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆడిన అండర్సన్- టెండూల్కర్ సిరీస్‌లో ప్రసిధ్ ఐదు టెస్టుల్లో మూడింటిలో ఆడి 14 వికెట్లు తీశాడు. కానీ, స్టార్టింగ్ మాత్రం చాలా టఫ్‌గా సాగింది. హెడింగ్లీలో జరిగిన ఫస్ట్ టెస్టులో, ప్రసిధ్ ఎక్కువగా షార్ట్ బాల్స్ వేసి, ఓవర్‌కు ఐదుకు పైగా రన్స్ ఇచ్చేశాడు. ఆ మ్యాచ్ ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో గుడ్-లెంగ్త్ బాల్స్ వేయాలని అతనికి క్లియర్‌గా చెప్పినట్టు అరుణ్ గుర్తుచేశాడు. షాకింగ్ విషయం ఏంటంటే, నెక్స్ట్ మ్యాచ్‌లోనే ప్రసిధ్ తన లెంగ్త్‌ను మార్చుకుని, కంట్రోల్‌తో బౌలింగ్ చేయడం స్టార్ట్ చేశాడు. సరిగ్గా అదే టైమ్‌లో అతన్ని డ్రాప్ చేశారు.బుమ్రా టీమ్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చినప్పుడు, ఎవరో ఒకరు తప్పుకోవాల్సిందేనని అరుణ్ ఒప్పుకున్నాడు. కానీ, లార్డ్స్‌లో తీసుకున్న నిర్ణయమే అతనికి నచ్చలేదు. అప్పుడప్పుడే ఫామ్ అందుకుంటున్న ప్రసిధ్ కృష్ణను పక్కనపెట్టి, డెబ్యూ ప్లేయర్ అన్షుల్ కంబోజ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. ఆ టెస్టులో ఇండియా 22 రన్స్‌తో ఓడిపోయింది. గంటకు 140 కి.మీ స్పీడ్‌తో బౌలింగ్ చేసే ఒక బౌలర్, కరెక్ట్ లెంగ్త్ అందుకున్నప్పుడు, అతన్ని ఎంకరేజ్ చేయాలి గానీ, బెంచ్‌కి పరిమితం చేయడం ఏంటని అరుణ్ క్వశ్చన్ చేశాడు."మీరు గేమ్‌కు కాదు, ప్లేయర్‌కు, అతని మైండ్‌సెట్‌కు కోచింగ్ ఇవ్వాలి" అని అరుణ్ స్ట్రాంగ్‌గా చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు పిచ్, కండిషన్స్ ఎలా ఉన్నాయో అర్థమయ్యాక, అతనికి బ్యాకప్‌గా ఉండాలి. ముఖ్యంగా, ఒక మిస్టేక్‌ను సరిదిద్దుకున్నాక అతన్ని టీమ్ నుంచి తీసేస్తే, అది అతని కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే కాకుండా, లెర్నింగ్ కర్వ్‌ను కూడా పాడు చేస్తుందని అరుణ్ చెప్పుకొచ్చాడు.సిరీస్ డిసైడ్ చేసే ఓవల్ టెస్టులో ప్రసిధ్‌ను మళ్లీ టీమ్‌లోకి తీసుకోగా, ఆ మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. మ్యాచ్ మొత్తంలో 8 వికెట్లు పడగొట్టి, సిరాజ్‌తో కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కుప్ప కూల్చేశాడు. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా సెన్సేషనల్ విక్టరీ కొట్టి సిరీస్‌ను లెవెల్ చేసింది. దీంతో, అరుణ్ చెప్పిన మాటలు 100% కరెక్ట్ అయ్యాయి. సరైన టైమ్‌లో నమ్మకం పెట్టి ఉంటే, ప్రసిధ్ ఈ ఫామ్‌ను ఎప్పుడో అందుకునేవాడు.అయితే, అరుణ్ కామెంట్స్ ప్రసిధ్ టాలెంట్‌ను క్వశ్చన్ చేసేవి కాదు. "గంటకు 140 కి.మీ స్పీడ్‌తో కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసే ఏ బౌలర్‌కైనా టాలెంట్ ఉంటుంది" అని క్లారిటీ ఇచ్చాడు. ప్రాబ్లమ్ అతని ఎబిలిటీతో కాదు, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో సరైన లెంగ్త్ ఎంచుకోవడంలోనే వచ్చింది. అది కోచింగ్ ద్వారా ఈజీగా సెట్ చేయొచ్చని, దానికోసం అతన్ని డ్రాప్ చేయాల్సిన అవసరం లేదని అరుణ్ స్పష్టం చేశాడు.



# షఫాలీ వర్మకు దక్కని అవకాశం

**● వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ**

ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా %ూ% జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్-బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్‌గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారే. ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘారే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు. ఆస్ట్రేలియా సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.

# తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

**శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి**

**వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక**

**ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన**

ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు.ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో




పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు

**● అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

టీమిండియా వెటరన్ బ్యాటర్స్ శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. ఐపీఎల్ 2025లో మెరుగైన ప్రదర్శన చేసినా.. అతనికి అవకాశం ఇవ్వకపోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని అగార్కర్‌ను ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.అయ్యర్‌కు భారత టీ20 జట్టులో చోటు లేదని, అతని కోసం ఎవర్నీ తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదన్నాడు. జట్టులోకి 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలమన్నాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్‌లు తప్పని పరిస్థితుల్లో జట్టులో చోటు కోల్పోవాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడటం దురదృష్టకరం. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. అంతేకాకుండా అతని వల్ల టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. శ్రేయస్ అయ్యర్ పరిస్థితి కూడా దురదృష్టకరమే. శ్రేయస్ అయ్యర్ కోసం జట్టులో ఎవర్నీ తప్పించాలి మీరే చెప్పండి ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదు. అదే సమయంలో మా తప్పు కూడా లేదు. మేం కేవలం 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్ తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే.'అని అగార్కర్ చెప్పుకొచ్చాడు. మరోవైపు సంజూ శాంసన్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'టీ20 జట్టును ఎంపిక చేసేటప్పుడు ఐపీఎల్ ప్రదర్శనలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని టెస్ట్ సిరీస్‌ల కారణంగా.. టీ20ల్లో చాలా మంది ఆటగాళ్లు ఆడాల్సి వచ్చింది. దాంతో టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్ల టీ20 సామర్థ్యం తగ్గినట్లు కాదు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లు టీ20 ఫార్మాట్‌కు అందుబాటులో లేనప్పుడు సంజూ శాంసన్, అభిషేక్ ఓపెనర్లుగా బరిలోకి దిగారు. అభిషేక్ అద్భుతమైన ప్రదర్శన తనను పక్కన పెట్టలేని పరిస్థితిని తీసుకొచ్చాడు. అంతేకాకుండా అతని ద్వారా టీమిండియాకు అదనపు బౌలింగ్ ఆప్షన్ లభిస్తోంది. టీ20 ప్రపంచకప్ తర్వాత శ్రీలంక వేదికగా జరిగిన టీ20 సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు అతను అందుబాటులో ఉండటంతో జట్టులోకి తీసుకున్నాం. సెలెక్షన్ కమీటీగా 15 మందిని ఎంపిక చేయడం మా పని. బ్యాటింగ్ లైనప్ ఎంచుకోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ తలనొప్పి. టీ20 క్రికెట్‌లో భారత్‌కు చాలా డెప్త్, ఆప్షన్స్ ఉన్నాయి.'అని చెప్పుకొచ్చాడు. అగార్కర్ కామెంట్స్‌ను బట్టి చూస్తే శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడనిపిస్తోంది. అదే జరిగితే సంజూ శాంసన్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.



# భారత క్రికెట్‌లో కోహ్లిది మరో స్థాయి!

భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఒక అసాధారణ వ్యక్తిత్వమని, ఒక అద్భుతమని మాజీ టీమ్ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. విరాట్ కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్‌నెస్ అదనపు బలమని అతడు కొనియాడాడు. ఈ మేరకు పాడ్‌కాస్ట్‌లో పలు వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.విరాట్ కోహ్లీ టీమ్ఇండియా కోసం ఎంతో చేశాడు. అతడిలా మరెవ్వరూ చేయలేదు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్‌నెస్ అతడి సొంతం. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్‌కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్‌నెస్ విషయంలో అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్‌నెస్‌లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది. టాలెంట్ ఉన్న ప్రతి ఆటగాడికి ఫిట్‌నెస్‌ను జోడించడం ద్వారా టీమ్ ఇండియా నాణ్యత మరింత మెరుగైంది" అని అన్నాడు.



కోహ్లీని ప్రశంసించిన రాయుడు, అతని టెస్టు రిటైర్మెంట్‌పై మాత్రం నిరాశ వ్యక్తం చేశాడు. "నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ రిటైర్మెంట్ తీసుకోవడం చాలా తొందరపాటు నిర్ణయం. అతడు కచ్చితంగా ఇంకా ఆడాల్సింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు ఉండాల్సింది. ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఫిట్‌నెస్ పరంగా చూసుకుంటే టీమ్ ఇండియాలో సగం మంది ఆటగాళ్లు కూడా అతడంత ఫిట్‌గా లేరు" అని రాయుడు తెలిపాడు.అదే సమయంలో, కోహ్లీ వ్యక్తిగత ఆనందమే తాను కూడా కోరుకుంటున్నానని తెలిపాడు. "కొన్నిసార్లు ప్రజలు భావిస్తారు, వందల సెంచరీలు కొట్టాడని, కోట్ల రూపాయలు సంపాదించాడని అందుకే సంతోషంగా ఉంటాడని. కానీ నిజంగా మనసారా సంతోషంగా ఉండటం వేరే విషయం. నేను కోరుకునేది అతడు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని మాత్రమే" అని తెలిపాడు.అంబటి రాయుడు తన కెరీర్‌లో ఎక్కువ భాగం విరాట్ కెప్టెన్సీ కిందే ఆడారు. 55 వన్డేలు, ఆరు టీ20లు ఆడిన రాయుడు, చెన్నై సూపర్ కింగ్స్ , ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లోనూ మంచి గుర్తింపు పొందారు. అందుకే కోహ్లీపై ఆయన కామెంట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.

# మెగాస్టార్ చిరంజీవి 'స్టాలిన్' రీ రిలీజ్ ట్రైలర్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన చిత్రాల్లో ఒకటైన 'స్టాలిన్' మళ్లీ థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిత్రాన్ని ఆగస్టు 22న 4%ఖ% టెక్నాలజీతో రీ-రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం మంగళవారం 'స్టాలిన్' 4%ఖ% రీ-రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. 2006లో ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఒక మంచి సామాజిక సందేశానికి యాక్షన్, ఎమోషన్స్ జోడించి మురుగదాస్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. ఇందులో చిరంజీవి నటన, ఆయన పలికిన శక్తివంతమైన సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 4%ఖ% ట్రైలర్‌లో ఆ పదునైన డైలాగులు, యాక్షన్ సన్నివేశాలు మరోసారి అభిమానులను అలరిస్తున్నాయి. ఈ చిత్రాన్ని చిరంజీవి సోదరుడు నాగబాబు నిర్మించగా, త్రిష కథానాయికగా నటించారు. ప్రకాశ్ రాజ్, ఖుష్బూ కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు. సందేశాత్మక చిత్రం కావడంతో పాటు, చిరంజీవి మార్క్ నటనతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులకు కూడా చేరువైంది. రీ-రిలీజ్ సందర్భంగా మెరుగుపరిచిన సాంకేతిక నాణ్యతతో 'స్టాలిన్' చిత్రాన్ని మరోసారి వెండితెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీ-రిలీజ్ కూడా మంచి వసూళ్లు సాధించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కమల్, రజనీలతో లోకేశ్ మల్టీస్టారర్ మూవీ




కూలీ సినిమాతో సూపర్ హిట్‌ని అందుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే నటుడు కార్తీతో ఖైదీ 2 సినిమాను లైన్‌లో పెట్టిన లోకేష్.. ఈ సినిమా కంటే ముందే మరో బిగ్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించబోతున్నాడని సమాచారం. సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్‌లతో కలిసి కలిసి లోకేష్ ఒక భారీ మల్టీస్టారర్ చేయబోతున్నట్లు- కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇద్దరు వయసు మళ్లిన గ్యాంగ్‌స్టర్ల కథ అని తెలుస్తుంది. ఇద్దరు లెజెండరీ నటుల ఇమేజ్‌కు తగ్గట్టుగా లోకేష్ కనగరాజ్ ఈ కథను సిద్ధం చేశాడని.. ఈ కథకు ఇద్దరు హీరోలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక ఈ చిత్రాన్ని కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ అయిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మించనుందని సమాచారం. దీనికి సంబంధించి త్వరలోనే ప్రకటన రాబోతుంది.

# దరుంధర్ మూవీ షూట్‌లో ఫుడ్ పాయిజనింగ్




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న ధురంధర్ మూవీ సెట్స్‌లో అపశృతి చోటుచేసుకుంది. కలుషిత ఆహారం తిని దాదాపు 120 మందికి పైగా సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. దీంతో వీరిని ఆసుపత్రికి తరలించగా.. కార్మికులందరి ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు- అధికారులు చెప్పారు. ధురంధర్ మూవీ షూటింగ్ కోసం వీరందరూ లేహ్‌కి వచ్చినట్లు తెలుస్తుంది. ఇక ఈ ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు- ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. రణ్‌వీర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ధురంధర్'. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

# థగ్ లైఫ్ ఫలితం.. నాన్నను దెబ్బతీయదు

## నటి శృతి హాసన్ కామెంట్స్



అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ శ్రుతిహాసన్ హిట్‌లను సొంతం చేసుకుంటున్నారు. తాజాగా 'కూలీ' సినిమాతో ప్రేక్షకులను పలకరించి ఆకట్టుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈసందర్భంగా హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రుతి తన తండ్రి కమల్‌హాసన్ గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రభావం తనపై ఎంతో ఉందన్నారు. నేను కమల్ హాసన్ కుమార్తెగా పరిచయమయ్యాను. కాబట్టి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. నా నటనను ఆయన యాక్టింగ్‌తో పోలుస్తుంటారు. కానీ దానివల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆయన ఎప్పుడూ నావెంట ఉండడం నా అదృష్టంగా భావిస్తాను. ఇండస్ట్రీలోని ఎంతోమందిలో ఆయన స్ఫూర్తి నింపారు. నాన్న నుంచి ఎన్నో పాఠాలు నేర్చుకోవచ్చు. ఎంత ఎదిగినా ఒదిగిఉండాలని ఆయన దగ్గర నుంచే నేర్చుకున్నాను' అని తెలిపారు. ఇక కమల్ హాసన్ నటించిన 'థగ్‌లైఫ్' మిశ్రమ ఫలితాలను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిపై శ్రుతిహాసన్ మాట్లాడుతూ.. బాక్సాఫీస్ నంబర్లు కమల్‌హాసన్‌ను ప్రభావితం చేయలేవని తెలిపారు. 'పదేళ్ల క్రితం ఇండస్ట్రీలో ఈ నంబర్ల ప్రస్తావన ఉండేది కాదు. మా నాన్న తన సొంత డబ్బు పెట్టి సినిమా తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆయనది నంబర్ల గురించి ఆలోచించే మనస్తత్వం కాదు. వాటి గురించి పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటారు' అని శ్రుతి హాసన్ వివరించారు.


# బిగ్ బాస్ హెూస్ట్ గా నయనతారకు ఆఫర్!

ఇప్పటివరకూ బాలీవుడ్ బిగ్ బాస్ ని లేడీ బాస్ రూల్ చేసింది రెండు సీజన్లు మాత్రమే.లేడీ సూపర్ స్టార్ నయనతారకు బిగ్ బాస్ హెూస్ట్ ఆఫర్ వరించిందా? ఏకంగా బాలీవుడ్ బిగ్ బాస్ హెూస్టింగ్ బాధ్యతలే ఇవ్వాలనుకుంటున్నారా? అంటే అవుననే ప్రచారం తెరపైకి వస్తోంది. ఇప్పటివరకూ బాలీవుడ్ బిగ్ బాస్ ని లేడీ బాస్ రూల్ చేసింది రెండు సీజన్లు మాత్రమే. రెండవ సీజన్ ని శిల్పా శెట్టి హెూస్ట్ చేయగా, మరో సీజన్ ని పరాఖాన్ హెూస్ట్ చేసారు. ఆ తర్వాత మరే నటి హెూస్టింగ్ బాధ్యతలు చేపట్టలేదు. అర్షద్ వార్సీ, అమితాబచ్చన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ ఇలా కొంత మంది స్టార్లు హెూస్ట్ చేసారు. ఇప్పటికే బిగ్ బాస్ లో మేల్ డామినేషనే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో తదుపరి సీజన్ హెూస్టింగ్ బాధ్యతలు నయనతారు కు అప్పగించాలని నిర్వాహకులు భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో ఇటీవలే నిర్వాహకులు ఆమెను కలిసినట్టు తెలిసింది. నయనతార కూడా పాజిటివ్ గానే స్పందించిందట. కానీ చేస్తాను? లేదా? అన్న తుది నిర్ణయం ఇంకా వెల్లడించనట్లు తెలుస్తోంది. తాను ఎస్ చెప్పినా? నో చెప్పినా పాజిటివ్ గా తీసుకోవాల్సిందిగా కోరిందట. దీన్ని బట్టి నయనతార లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో ఇలాంటి అవకాశాలు వస్తే మరో మాట లేకుండా నో చెప్పేది. సినిమా ప్రచారానికి, ప్రకటనలకు చాలా కాలంగా నయనతార దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. ప్రచారం కోసం ప్రత్యేక ప్యాకేజీ ఆఫర్ చేసినా ? నో చెప్పేది. అయితే ఇటీవలి కాలంలో లేడీ సూపర్ స్టార్ కూడా పద్దతి మార్చింది. మెగా స్టార్ చిరంజీవి 157వ సినిమా ప్రారంభానికి ముందే ప్రీ లాంచ్ ప్రచారంలో పాల్గొంది. దీంతో నిబంధనలు సడలించినట్లు నెట్టింట హైలైట్ అయింది. సొంత బ్యానర్లో సినిమా నిర్మాణం చేపట్టిన నాటి నుంచి ప్రచారం విలువ తెలుసుకున్న నటిగా హైలైట్ అయింది. ఈ నేపత్యంలోనే చిరంజీవి సినిమా విషయంలో ప్రచారం పరంగా పాజిటివ్ గా ఉన్నట్లు కనిపించింది. తాజాగా బిగ్ బాస్ నిర్వాహకులుతోనూ పాజిటివ్ గా మాట్లాడటం ఆసక్తికరం. మరి ఆమె హెూస్ట్ చేస్తుందా? లేదా? అన్నది తేలాలంటే ఇంకా సమయం పడుతుంది. ప్రస్తుతం అమ్మడు నటిగా బిజీగా ఉంది.



# సందేశ సినిమాల్లో నారాయణమూర్తిదే పైచేయి

## నటుడు బ్రహ్మానందం కితాబు



ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'యూనివర్సిటీ- పేపర్ లీక్'. ఇది ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో టీమ్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి బ్రహ్మానందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్.నారాయణమూర్తితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈరోజు మన దేశ విద్యావ్యవస్థ మారిపోయింది. అది ఎలా ఉంది అనే అంశంపై తమ్ముడు నారాయణమూర్తి రూపొందించిన గొప్ప చిత్రమిది. నాకు ఆయన 40 సంవత్సరాలుగా తెలుసు. నిరంతరం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఈ సినిమా కూడా పేద ప్రజల కోసమే తీశారని అన్నారు. నారాయణమూర్తి ఎన్నో త్యాగాలు చేశారు. ఆయన జీవితం మీకు అంకితం. చివరిశ్వాస వరకూ మీకోసం కష్టపడుతూనే ఉండాలని కోరుకుంటున్నాను. ఇది ఎంతో అందమైన సినిమా. ఇందులో నిజాలుంటాయి.. బూతులు ఉండవు, జీవితపు లోతులుంటాయి. 'పెద్ద వాళ్లకు కావాలంటే నాలో అమ్మడానికి చాలా ఉన్నాయి.. కిడ్నీ కూడా ఉంది' అంటూ సాగే కొన్ని డైలాగులు వింటే హృదయం కదిలిపోయింది. ఈ సినిమాను అందరూ చూడాలి. అర్థం చేసుకోవాలి. సమాజం బరువు మోసే వ్యక్తి నారాయణమూర్తి. ఆయన ఒక శక్తి అన్నారు. నారాయణమూర్తి చేసినన్ని మంచి పనులు నేను చేయలేదు. చేస్తానో, లేదో కూడా తెలియదు. నాకు తెలిసినప్పటినుంచి ఆయన ఒకేలా ఉన్నారు. అవే చెప్పులు.. అదే ప్యాంటు-షర్ట్.. అదే ఆటో. ఒక్క సినిమా హిట్ అయితే ఈ రోజుల్లో మనం ఎలా ప్రవర్తిస్తున్నామో అందరికీ తెలుసు. 40 సంవత్సరాల కెరీర్‌లో ఎంతోమంది ఎన్నో ప్రలోభాలు పెట్టినా వాటికి తలొంచలేదు. నాకు వెంకటేశ్వరస్వామి అంటే ఇష్టం.. నారాయణమూర్తి అంటే ఇష్టం' అని అన్నారు. ఇక సినిమాను ఉద్దేశిస్తూ.. ఈ దేశాన్ని మళ్లీ బడిలో వేయాలి అని బ్రహ్మానందం చెప్పారు. నారాయణమూర్తి మాట్లాడుతూ.. 'తెలుగు చిత్ర పరిశ్రమలో బ్రహ్మానందం మహానటుడు, మహా జ్ఞాని. అన్నిటికీ మించి మాస్టారు. అందుకే ఈ సినిమాను ఆయనకు చూపించాను. ఆయన వెంటనే నా విజ్ఞప్తిని మన్నించి 'యూనివర్సిటీ'ని చూశారు. నన్ను ఆశీర్వదించారు. ఆయన స్పీచ్ వింటుంటే నాకు ఆనందబాష్పాలు ఆగలేదు' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.